దారులన్నీ సీఎం కేసీఆర్ సభ వైపే

• సభకు భారీగా జన సందోహం • సీఎం సభ గ్రాండ్ సక్సెస్

కడ్తాల్: కల్వకుర్తిలో సీఎం కేసీఆర్ సభకు తరలుతున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి వడ్డెర బస్తీనుంచి తరలివస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి రూరల్, నవంబర్19: కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభకు కల్వకుర్తి నియోజకవర్గంలోనిఅన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, మహిళలు మినీ స్టేడియంకు వివిధ వాహనాలలో తరలివచ్చారు. కల్వకుర్తి పట్టణం, మండలంలోని ఆయా గ్రామాల నుండి నాయకులు డీజేలు, బ్యాండ్‌మేళాలతో నృత్యాలు చేసుకుంటూ ర్యాలీగా చేరుకున్నారు.సీఎంప్రజా ఆశీర్వాద సభ సందర్భంగా పట్టణమంతా పెద్ద పెద్ద ఫ్లెక్సీలతో నింపారు. సభా ప్రాంగణంలో బీఆర్ఎస్ నాయకులు భారీ కటౌట్‌లను ఏర్పాటు చేశారు. సీఎం హెలికాప్టర్‌లో కల్వకుర్తి పట్టణానికి చేరుకోగానే జనాలు కండువాలతో, ఈలలతో సందడి చేశారు. పలువురు మహిళలు బోనాలతో సీఎం సభకు చేరుకుని కళాకారుల పాటలకు డాన్స్‌లు చేస్తూ స్వాగతం పలికారు. సభకు చేరుకున్న జనం సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. భారీగా జనాలు సభా స్థలికి చేరుకోవడంతో సభ విజయవంతమైంది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జీహెచ్ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, వైస్ చైర్మన్ షాహేద్, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి,ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, పార్టీ పట్టణాధ్యక్షుడు బావండ్ల మధు, జెడ్పీటీసీలు, ఉప్పల వెంకటేశ్, విజితారెడ్డి భరత్‌ప్రసాద్, ఎంపీపీలు సామ మనోహర, విజయ, లతో పాటు ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

కడ్తాల్ నుంచి..

కడ్తాల్, నవంబర్ 19: కల్వకుర్తిలో ఆదివారం నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభకు కడ్తాల్ మండలం నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జాతీయ రహదారితోపాటు ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వందల సంఖ్యల వాహనాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నుంచి సీఎం సభకు ట్రాక్టర్‌లో తరలివస్తున్న జనం

వెల్దండ నుంచి..

వెల్దండ, నవంబర్ 19: కల్వకుర్తిలో ఆదివారం జరిగిన సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వెల్దండ మండలంలోని అన్ని గ్రామాల నుంచి గులాబీ సైన్యం వేలాదిగా తరలివెళ్లారు. డీజే డ్యాన్స్‌లు, పటాకుల మోత , ఆటాపాటలతో ర్యాలీగా తరలివెళ్లారు. పోతెపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు డ్రెస్ కోడ్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రహదారులన్నీ కల్వకుర్తి సభ వైపే మళ్లాయి. కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వెల్దండ: చొక్కన్నపల్లి నుంచి కేసీఆర్ సభకు తరలుతున్న గులాబీ సైన్యం

కడ్తాల్: ర్యాలీలో డప్పు కొడుతున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

వెల్దండ: పోతెపల్లి నుంచి కేసీఆర్ సభకు వెళ్తున్న మహిళలు

శ్రీశైలంలో కార్తీక సంబురాలు

శ్రీశైలం, నవంబర్ 19: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున మహా పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడు తుంది. పరమ శివుని దర్శనానికి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండే కాక ఉత్తర దక్షిణాది యాత్రికులు ఆదివారం సాయంత్రానికి అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకున్నారు. భక్తులకు స్వామిఅమ్మవార్ల అలంకార దర్శనాలు కల్పించడంలో ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో పెద్దిరాజు అధికారు లకు ఆదేశాలు ఇచ్చారు. భకుల రద్దీ అధికంగా ఉండటంతో పలు ఆర్జితసేవల్లో తాత్కాలిక మార్పులు చేసినట్లు చెప్పారు. తెల్లవారుజామున కృష్ణా నదిలో పుణ్య స్నానాలు చేసుకుని కృష్ణమ్మకు పసుపు కుంకుమ సారెలు ఇచ్చి కార్తీక దీప దానాలు చేశారు. కార్తీక దీపాలను వెలిగించుకునేందుకు భక్తులకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధిలో, గంగాధర మండపం వద్ద ఏర్పాట్లు చేయబడ్డాయని ఆలయ ఏఈఓ మోహన్ తెలిపారు. ప్రతి భక్తునికి లడ్డూ ప్రసాదా లు అందేలా విక్రయ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పా ట్లు చేసినట్లు చెప్పారు. విద్యుద్దీప కాంతు లతో అలరారుతున్న ఆలయ శోభను వీక్షిసూ భక్తులు ఆధ్యాత్మిక ఆనంద పరవశులవుతున్నారు.

పుష్కరిణికి పూజలు చేస్తున్న భక్తులు

దశవిధ హారతులు..

శ్రీభ్రమరాంబ మల్లికార్జునుల ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్త పూజలానంతరం పుష్కరిణి వద్ద వేంచేబు చేయించి ప్రత్యేక పుష్పాలంకరణతో లక్ష దీపార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఓ పెద్దిరాజు తెలిపారు. కార్తీక మాసంలో పుష్కరిణి వద్ద మహిళలు దీపాలు వెలిగించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసంలో ప్రతి సోమవారం పుష్కరిణి హారతి అత్యంత వైభవంగా జరుగుతుందని అన్నారు.

కడ్తాల్: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు

కడ్తాల్, నవంబర్ 19: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండలంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం జోరుగా సాగుతుంది. ఆదివారం మండల కేంద్రంలో రైతులను కలిసి మ్యానిఫెస్టో అంశాలను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్‌యాదవ్‌ని గెలిపించాలని కోరారు. సీఎం కేసీఆర్ రైతుల కష్టాలను దూరం చేశారని తెలిపారు. 24 గంటల కరెంట్‌తో అన్నదాతలు సంతోషంగా వ్యవసాయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రైతులకు అన్ని విధాలా మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

కొట్రలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, నవంబర్ 19: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని చొక్కన్నపల్లి, పెద్దాపూర్, తిమ్మినోనిపల్లి, అజిలాపూర్, కొట్ర, చౌదర్‌పల్లి, రాచూర్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మద్దతుగా శనివారం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కర పత్రాలు పంచి పెట్టారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కల్వకుర్తికి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్‌యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, పెద్దాపూర్ గేటు వద్ద వాహనం నిలిపి ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ముసలవ్వను కోరారు. కార్యక్రమం రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు భాస్కర్‌రావు, పెద్దాపూర్ మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, కొట్ర ఎంపీటీసీ కృష్ణయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెల్దండ ఎంపీటీసీ నిరంజన్, యాదగిరి, ఆనంద్,శంకర్, ప్రభాకర్, కృపానందం, రాము, అర్జున్, శేఖర్, రవి, బాల్‌రాజ్, చంద్రశేఖర్, వెంకటయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, గజిని శ్రీను, శ్రీకాంత్, రాజు, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, మల్లయ్య, బాలకృష్ణ, సాయిలు, మట్టపర్వతాలుగౌడ్ పాల్గొన్నారు.

ఊర్కొండ మండలంలో..

ఊర్కొండ, నవంబర్19: బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. మండల కేంద్రంతో పాటు, ఊర్కొండ పేట, జకినాల పల్లి, బొమ్మరాజుపల్లి, రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి, ఇప్పపహాడ్, మాదారం, గుడిగానిపల్లి, జగబోయిన్‌పల్లిలో ఆదివారం గిరినాయక్, వీరారెడ్డి, జంగయ్య ప్రచారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డా,సి లక్ష్మారెడ్డి ని ముచ్చటగా ముడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఉన్నారు.

శ్రీశైలంలో కేంద్ర ఐఆర్ఎస్ అధికారి

శ్రీశైలం, నవంబర్ 19: శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను ప్రగ్యా సహాయ్ సక్సేనా ఐఆర్ఎస్, కేంద్ర ప్రభుత్వ డైరెక్ట్ ట్యాక్సెస్ సెంట్రల్ బోర్డ్ సభ్యులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకున్న వీరికి ఏఈవో మోహన్ పూలమాలు వేసి, అర్చక వేదపండితులచే తిలకధారతో స్వాగతం పలికారు. కార్తీకమాసం సందర్భంగా వచ్చిన వీరు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.



మల్లన్న సేవలో ఐఆర్ఎస్ దంపతులు